# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 07 జూన్, 2024 | పేజీలు : 4





అర్హులైనవారికి రేషన్‌కార్డులు మంజూరు చేయండి : సిపిఐ

## రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎంపి చామల



### యాదాద్రి వేదపండితులకు సరుకుల విరాళం

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదినోత్సవం పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నివాసంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. సుమారు 100 మంది అభిమానులు, పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు సంజీవరెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వేముల వీరేశం, కాంగ్రెస్ నాయకులు దుంబాల వెంకటరెడ్డి, మైలారుగూడెం గ్రామానికి చెందిన బండి అశోక్ యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్యేకంగా తీసుకొచ్చిన కేక్ ను బిర్లా ఐలయ్య కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుప్పాల నరసింహులు, గోపాల యాదగిరి, బండి రాములు, కాదూరి కృష్ణ, కాదూరు భానుచందర్, బండి బాలు, శ్రవణ్,బుడిధ నాగరాజు, బరిగే రామచందర్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో పనిచేస్తున్న అర్చకులు వేద పండితులకు ఈ సందర్భంగా ఐలయ్య సరుకులను ప్రధానం చేశారు. పండితులు ఈ సందర్భంగా వేద ఆశీర్వచనం చేసి దీవించారు.

### ఆలయాల్లో ప్రత్యేక పూజలు

జన్మదినోత్సవ సందర్భంగా బీర్ల అయిలయ్య తన స్వగ్రామమైన సైదాపురం గ్రామంలోని వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే యాదగిరిగుట్ట పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నివాసంలో తన తల్లి ఆశీర్వాదం తీసుకున్నారు.

## కాంగ్రెస్, సిపిఐ శ్రేణులకు ధన్యవాదాలు



**ప్రజాపక్షం/డిండి :** నల్గొండ పార్లమెంట్ ఎన్నికల్లో కమ్యూనిస్టులు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం శ్రమించి పనిచేసి గెలుపులో భాగస్వాములు అయిన కాంగ్రెస్, సిపిఐ పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. సిపిఐ జిల్లా నాయకులు వెంకటరమణ, బుచ్చిరెడ్డి, మైనోద్దిన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావులు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డి విజయం కోసం పొత్తులో భాగంగా నిర్వీరామంగా పనిచేసిన సిపిఐ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు, కార్యదర్శులు, మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఎంతో శ్రమించి పట్టుదలతో గెలుపే లక్ష్యంగా గ్రామస్థాయిలో పని చేసి రఘువీర్‌రెడ్డిని 5,52,000 ఓట్ల మెజార్టీతో గెలుపొందడానికి కృషి చేసి గెలుపులో భాగస్వాములైన కాంగ్రెస్, సిపిఐ అనుబంధ సంఘాల నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.




ప్రజల మనిషి చండ్ర రాజేశ్వర్‌రావు




ఎన్ఎఫ్ఐడబ్ల్యు పోరాటాలతోనే మహిళా రిజర్వేషన్లు

## రెండు కార్లు ఢీ.. ముగ్గురికి తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** రెండు కార్లు ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జిపై గురువారం చోటు చేసుకుంది. వన్ టౌన్ ఎస్ఐ శ్రీనునాయక్ తెలిపిన వివరాల ప్రకారం హైద్రాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పొట్ల రామారావు తన సోదరుడు ప్రసాద్‌తో కలిసి కారులో గురజాల వైపు వెళ్తున్నారు. మిర్యాలగూడ మండలం ముల్కలకాల్వ గ్రామానికి చెందిన పొదిల వేణు తన కారులో హైద్రాబాద్ వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఇరువురు పట్టణంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్దకు రాగానే వేణు స్కార్పియోకారు టైర్ పగిలి ఎదురుగా వస్తున్న రామారావు కారుపైకి దూసుకెళ్లి వేగంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో రామారావు, ప్రసాద్‌లు తీవ్రంగా గాయపడడంతో మెరుగైన వైద్యం నిమిత్తం హైద్రాబాద్‌కు తరలించారు. అదేవిధంగా ఈ ప్రమాదంలో వేణుకు కూడా గాయాలైనట్లు తెలిపారు. రెండు వాహనాల్లో ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకోవడంతో ప్రాణపాయ పరిస్థితి తప్పిందన్నారు. బాదితుడు రామారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# బంగారు భవిష్యత్తుకు బాట ప్రభుత్వ పాఠశాలలు



**ప్రజాపక్షం/గుండాల :** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దడం జరుగుతుందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంట మారయ్య అన్నారు. గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మండల పరిధిలోని పెద్దపడిశాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంట మారయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అండెం శ్రీనివాస్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తుంది, తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిల ద్వారా పాఠశాలలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తుందని తద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ రణమల్ల శ్రీమతమ్మ, ఉపాధ్యయులు, పారిజాత, దుర్గభవాని, క్రాంతి, ఆశా బేగం, రాములు, రాజు, శ్రీధర్, కమిటి సభ్యులు పావని, సరిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఎక్కండి ఉచితంగా చీర బహుమతి పొందండి



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** మిర్యాలగూడ డిపో ఆర్టీసీ వారు విజయవాడ రూట్‌లో తమ డీలక్స్ సర్వీస్‌ల ఆదాయం పెంపుతో తమ లక్ష్యం ఓఆర్ సాధించడానికి మహిళ ప్రయాణీకులతో తమ సర్వీసుల సీట్లను ఖాళీ లేకుండా ప్రతి సర్వీస్ సీటింగ్ పరిమితితో ప్రయాణింపచేయడానికి మహిళలను ఆకట్టుకోవడానికి మిర్యాలగూడ నుంచి విజయవాడకు నడిచే డీలక్స్ సర్వీస్‌లో బస్సు ఎక్కండి ఉచితంగా చీర బహుమతిని పొందండి అని జీవిమాల్ సౌజన్యంతో గిఫ్ట్ స్కీంను ప్రారంభించారు. ఈ స్కీం ప్రారంభం తరువాత అనుకున్న విధంగానే మహిళలు డీలక్స్ బస్సులో ప్రయాణించడానికి ఇష్టపడుతున్నారని, ఆర్టీసి ఆశించి ఓఆర్ సాధనలో కొంతమేరకు మహిళలు సహకరిస్తున్నారని డీఎం పాల్ తెలిపారు. అనంతరం డ్రాలో గెలుపొందిన భద్రమ్మ, పోలి శారద, లాస్యలకు చీరెలను అందచేశారు. కార్యక్రమంలో సీఐ భారతిబాయ్, ఎంఎఫ్ యాదగిరి, జీవీ మాల్ సిబ్బంది హరి, సంపత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ర్యాంకర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో పట్టణానికి చెందిన భూక్యా సిరివెన్నెల సాయి ఎస్టీ కేటగిరిలో 18వ ర్యాంకు సాధించడంతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి విద్యార్థిని గృహానికి వెళ్లి విద్యార్థిని, కుటుంబసభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థిని సిరివెన్నెల సాయికి స్టెతస్కోప్‌ను బహుమతిగా ఇచ్చి ఉన్నత విద్యను అభ్యసించి మంచి డాక్టర్‌గా పేదలకు సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్చాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** చదువుకునే వయస్సు గల బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ఉపాధ్యాయులు అందరు కృషి చేయాలని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు అన్నారు. గురువారం పాఠశాలలో బడిబాట కార్యక్రమ సమావేశంలో ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. డ్రాప్‌అవుట్ పిల్లలను గుర్తించి పాఠశాలలో చేరే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొర్ర లోక్యనాయక్, నల్ల నర్సింహా, సీతారాం, జగదీష్, శ్రీపతిరావు, అక్కిరెడ్డి, దేవ కుమార్, సైదానాయక్, కళమ్మ, నీరజ, నాగేంద్రమ్మ, మంజుల,ఉమ మహేశ్వరి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శాంతి కోసం ఉజ్జీవ సభలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** దేశ ప్రజల శాంతి కొరకు సువార్త ఉజ్జివ సభలు నిర్వహించినట్లు పాస్టర్ డి. జేఫన్యా శాస్త్రీ వ్యాఖ్యోపదేశంలో అన్నారు. మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులోని సబ్ స్టేషన్ ఆవరణంలో మంగళ, బుధవారం సాయంత్రం వేళలలో సువార్త ఉజ్జివ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిశుద్ధాత్మ ప్రార్థన ప్రేయర్ మినిస్టర్ సంఘ సభ్యులు బ్రదర్ ఆర్. జక్కరయ్య, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు కొత్త చట్టాలు రావాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** దేశంలో మహిళలపై ఇంకా వివక్షత కొనసాగుతుందని నిత్యం ఏదో ఒక ప్రాంతంలో హత్యలు, అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని వాటిని ఆపేందుకు ప్రభుత్వాలు కొత్త చట్టాలు తెచ్చి దోషులను కఠినంగా శిక్షించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ డిమాండ్ చేశారు. మహిళా సమాఖ్య 70వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ పట్టణంలోని సాగర్ రోడ్డు 10వ వార్డులో గల ముత్యాలమ్మ కాలనీలో సంఘం సభ్యులతో సంఘం జెండాను ఎగురవేసి కేక్ కట్‌చేసి ఉత్సవాలు జరిపారు.ఈ సందర్భంగా రమ మాట్లాడుతూ దేశంలో మహిళలపట్ల చులకన భావాన్ని అసమానతలను తొలగించి సమానత్వాన్ని, శాంతిని అభివృద్ధిని సాధించాలనే ధ్యేయంతో జూన్ 6, 1954లో భారత జాతీయ మహిళ సమాఖ్య ఏర్పడిందన్నారు. నాటి నుంచి నేటివరకు దేశవ్యాప్తంగా మహిళల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి విజయాలు సాధించుకున్న ఘనత సంఘానికే దక్కిందన్నారు. అయినప్పటికీ సమాజంలో మూఢ నమ్మకాల వల్ల నేటికీ తండాలు, గూడాలతో పాటు పట్టణాల్లో సైతం బాల్య వివాహాలు చేస్తున్నారని, ఇప్పటికైనా బాల్య వివాహాల నిషేదాన్ని పకడ్బందీగా అమలు చేసి చదువుకునే వయసులోనే బాలికలను చదివించుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. విదేశాలలో ఉన్నవారు లక్షలలో జీతాలు వస్తున్నాయని మహిళలను అదనపు కట్నం ఇచ్చి పెళ్లిళ్లు చేసినా వారికి రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎంతో మంది మహిళలు విదేశాల్లో ఉన్న భారతీయులను పెళ్లి చేసుకున్నప్పటికీ వారు స్వదేశానికి రాకుండా మహిళల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, దీనిపై ప్రభుత్వం దృష్టిసారించి పెళ్లిళ్లు చేసుకొని స్త్రీలను వదిలి విదేశాలకు వెళ్లినవారిని తక్షణమే రప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎఫ్ఐడబ్లు టౌన్ కన్వీనర్ పుట్టమెల సుజాత, నాయకులు జె.విజయ, భవాని, జ్యోతి, సునీత, శంకరమ్మ, రేణుక, గంగా భవాని,అనిత పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ



**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి ఇంటర్నల్ డిస్ట్రిక్ స్క్వాడ్ టీం పద్మావతి, వ్యవసాయ సహాయ సంచాలకుడు, తుర్కలషాపురం, బొమ్మల రామారం మండల వ్యవసాయ అధికారులు దుర్గేశ్వరీ, పద్మ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గుండాల మండల పరిధిలోని ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి లావణ్యతో కలిసి తనిఖీ చేశారు. మండలంలోని మన గ్రోమోర్, శ్రీ మహాలక్ష్మి సీడ్స్, ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్ దుకాణాలను తనిఖీ నిర్వహించి విత్తన రషీదులను, ఇన్‌వాయిస్‌లను, స్టాక్ రిజిస్టర్‌లను, డెలివరి చలానా స్టాక్ బోర్డుపై విత్తనాల ధరలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు రైతులకు రషీదులు తప్పనిసరిగా ఇవ్వాలని, ఇచ్చిన రషీదులను పంట కాలం పూర్తి అయ్యేంత వరకు భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అమ్మాలని, ఎంఆర్‌పి ధరలకే విత్తనాలను విక్రయించాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# కౌంటింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాలని బిఆర్‌ఎస్ ఆందోళన

**ప్రజాపక్షం/నల్లగొండ :** పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్ హాలులో గత రెండు రోజుల నుంచి అవకతవకలు జరుగుతున్నా ఎన్నికల రిటర్నింగ్ అధికారి పట్టనట్లుగా వ్యవహారిస్తున్నారని బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ఆరోపించారు. కౌంటింగ్ సెంటర్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ఫలితాల కౌంటింగ్ పూర్తయినప్పటికీ వాటిని వెల్లడించడంలో ఆలస్యం చేస్తున్నారని అన్నారు. మూడు రౌండ్లు పూర్తయ్యేసరికి తాను 4,359 ఓట్ల మెజార్టీలో ఉన్నామని అయినా మెజార్టీనంతా గోలుమాలుచేసి కాంగ్రెస్ అభ్యర్థి అధిక మెజార్టీతో ఉన్నాడని అద్భుతక కల్పనలు చేస్తున్నారని ఆరోపించారు. ఓట్ల లెక్కింపును పారదర్శకంగా నిర్వహించడం లేదని మూడవ రౌండ్‌లో అన్ని అనుమానాలున్నాయని, మరోసారి మూడోరౌండ్ ఓట్ల లెక్కింపు జరుపాలని అన్నారు. నల్లగొండ మాజీ ఎంఎల్‌ఏ కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల అధికారి ఏకపక్షంగా వ్యవహారిస్తున్నారని, బిఆర్‌ఎస్ అభ్యర్థికి కనీసం సమయం కూడా ఇవ్వడం లేదని తమ అభ్యర్థి ఏజెంట్ల సంతకం లేకుండానే కాంగ్రెస్ లీడులో ఉన్నట్లు ప్రకటిస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు ప్రకటించిన ఓట్ల లెక్కింపు విషయంలో అనుమానాలు ఉన్నాయని రెండో ప్రాధాన్యత ఓట్లు కూడా తారుమారు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఓట్ల లెక్కింపు పారదర్శకంగా నిర్వహించాలని కోరారు.

## ఘనంగా సిరాజ్‌ఖాన్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** టిపిసిసి నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు ఎంఎ. సిరాజ్‌ఖాన్ జన్మదిన వేడుకలు గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కైసర్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనతో కేక్ కట్ చేయించారు. అనంతరం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుదర్‌రెడ్డి, చిత్రియాల పిఏసిఎస్ చైర్మన్ జాలే నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, నాయకులు నాయిని మాధవరెడ్డి, మంగ్యానాయక్, అందుగుల ముత్యాలు, కోట్ల జగదీష్‌పటేల్, పెద్దిశెట్టి సుధాకర్, నాయిని ప్రభాకర్‌రెడ్డి, బొడిగె శంకర్‌గౌడ్, వరికుప్పల శ్రీను, బక్కలయ్య, తోటపల్లి వెంకటయ్య, శంకర్‌నాయక్, లాలునాయక్, బీమ్ సింగ్, అనిల్‌కుమార్, టిజేఎస్ కిరణ్, వస్త్రాం, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జన్మదిన వేడుకలో ఇబ్రాహింపురం నాయకులు



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి సామల కనకరాజు, ఐలయ్య వీరాభిమాని కట్టెల సురేష్ యాదవ్ లు పాల్గొని ఐలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. వీరితోపాటు మేకల జహంగీర్ యాదవ్,పల్లె నర్సింహ గౌడ్,శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్) :** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న గౌడ్‌లు అన్నారు. గురువారం మండలంలోని చిన్నగారకుంటతండా ఆవాసం గ్రామం పెద్దగారకుంటతండాలో నాభిశిల ప్రతిష్ఠాపన పదవ వార్షికోత్సవం సందర్భంగా పిజికెటి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లో దాగివున్న క్రీడా ప్రతిభా ఇలాంటి పోటీలతో బయటికి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి, నాయకులు బచ్చలకూరి సైదులు, సందీప్ రాథోడ్, ధరావత్ నాగేష్, ధరావత్ సూర్యం, నరేష్, రాజు, వీరస్వామి, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**దశదినకర్మకు హాజరైన కాంగ్రెస్ నాయకులు**

మండలంలోని గాజులమల్కాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బెల్లకొండ శ్రీరాములు మాతృమూర్తి దశదిన కర్మలో టిపిసిసి కార్యదర్శి తూముల భుజంగరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి వెంకన్న, పిన్నని కోటేశ్వర్ రావు, అనిరెడ్డి వెంకట్ రెడ్డి, రామకృష్ణఆరెడ్డి, వెంకటేశ్వర్లు, సైదులు, నరేష్, సైదులు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపోరాటాలతోనే సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్‌లో చేరికలు




**ప్రజాపక్షం/సూర్యాపేట :** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలను చూసే వివిధ పార్టీల నుండి మా పార్టీలో కార్యకర్తలు, నాయకులు చేరుతున్నారని ఆ పార్టీ సీనియర్ నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుకలు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్‌లో చివ్వెంల మండలం మోదీపురం గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు మాస్ లైన్ పార్టీలో చేరారు. వారికి వారు పార్టీ కండావు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. గతంలో పాలన చేసిన పార్టీలు పేదల అభివృద్ధిని విస్మరించాయన్నారు. విప్లవ పార్టీలతోనే పేదల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఎస్‌కె వాజిద్, పార్టీ డివిజన్ కార్యదర్శి పిడమర్తి లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు బ్యూటీషియన్‌లో శిక్షణ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** జిల్లా కేంద్రంలోని మహిళలకు బ్యూటీషియన్ రంగంలో నెలరోజుల పాటు వెయ్యి రూపాయలతో ఉర్వి విక్రమ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నట్లు శిక్షకురాలు శ్రీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పేద, మధ్యతరగతి మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. జూన్ 10 నుండి జూలై 10వ తేదీ వరకు శిక్షణ ఇచ్చిన అనంతరం ధృవీకరణ పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళలు ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోటోలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9966846111ను సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలు విజ్ఞానానికి నిలయాలు

**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్) :** ప్రభుత్వ పాఠశాలలు విజ్ఞానికి నిలయాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పాఠశాలలో చేరిన విద్యార్థులకు డిజిటర్ తరగతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మినరల్ వాటర్, మధ్యాహన భోజనం సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈనెల 19 వరకు జిల్లా వ్యాప్తంగా బడిబాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జీ ప్రదానోపాధ్యాయులు ఎండి జమాల్ షరీఫ్, కెజిబివి ఎస్ఓ ఆసియా జబీన్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వీరేందర్, సుశీల, ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, ఉపేంద్ర, ధనలక్ష్మీ, మల్లీశ్వరి, వెంకటేశ్వర్లు, భిక్షం, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూ పోరాట యోధుడు చంద్ర ఆశయాలను కొనసాగిద్దాం



**ప్రజాపక్షం/నల్లగొండ :** నిరుపేదలకు భూమి దక్కాలని దేశవ్యాప్తంగా భూపోరాటాలకు శ్రీకారం చుట్టిన చంద్ర రాజేశ్వర్‌రావు ఆశయాలను కొనసాగిద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. చంద్ర రాజేశ్వర్‌రావు జయంతి సందర్భంగా సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పేద వర్గాల కోసం అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి కార్మిక, రైతాంగ ఉద్యమాలను నిర్వహించిన గొప్ప కమ్యూనిస్టు యోధులు రాజేశ్వర్‌రావు అన్నారు. సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి నీతి, నిజాయితీతో కడవరకు కమ్యూనిస్టుగానే జీవిస్తూ పేద వర్గాల హక్కుల కోసం నిలబడ్డ నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, నాయకులు లెనిన్, ముండ్ల ముత్యాలు, సుజాత, మదార్, యూసూఫ్ తదితరులున్నారు.

## బడిబాటకు కదంతొక్కిన ప్రభుత్వ ఉపాధ్యాయులు




**ప్రజాపక్షం/అనంతగిరి :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమం గురువారం మండలంలో షురూ అయింది. కాగా మండలంలోని త్రిపురవరం,గోండ్రియాల,శాంతినగర్, అనంతగిరి,అమీనాబాద్, పాలవరం,సింగారం హైస్కూల్స్‌తో పాటు అన్ని ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు బడిబాట కార్యక్రమానికి కదం తొక్కారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తమ పాఠశాలల పదవతరగతి ఫలితాలకు కరపత్రాలను గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలయ్యే సంక్షేమ పథకాలను ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులకు ఉచితంగా ఆంగ్ల విద్యతో పాటు యూనిఫామ్, పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్ల పదవతరగతి వరకు చదవడం వలన బాసర ట్రిపుల్‌ఐటీలో సీట్లు సాధించవచ్చని ప్రచారం నిర్వహించారు.బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు పోనుగోటి కోటయ్య, బంధం వెంకటేశ్వర్లు, గంధం కృష్ణయ్య, తల్లాడ శ్రీనివాసరావు,మంగమ్మ, శేఖర్, వెంకటయ్య, సుజాత, సుకన్య,బొల్లికొండ కోటయ్య, విజయరాని, సుధాకర్, ఆర్‌కెరెడ్డి, ఓరుగంటి రంగారావు, శాంతయ్య,మస్తాన్,బాలాజీ,బంధం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి చామలను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/తిరుమలగిరి :** భువనగిరి పార్లమెంట్ సభ్యులుగా విజయం సాధించిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని గురువారం తిరుమలగిరి మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్, కౌన్సిలర్ గుగులోతు భాస్కర్ నాయక్, కె లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## 17.40 లక్షలకు దేవాలయ భూమి కౌలువేలం



**ప్రజాపక్షం/నూతనకల్ :** మండంలోని మిర్యాల గ్రామానికి చెందిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవావలయ పరిధిలో ఉన్న భూమి సుమారు 100.20 ఎకరాలు భూమి సంవత్సరం కౌలుకు గురువారం దేవాలయంలో వేలం నిర్వహించినట్లు ఆ శాఖ అధికారి కుశలయ్య తెలిపారు. గ్రామానికి చెందిన కొంపెల్లి నాగరాజు రూ. 17.40 లక్షలకు వేలం పాడి అట్టి భూమిని కౌలుకు దక్కించుకున్నట్లు తెలిపారు. వేలం సందర్భంగా గ్రామంలో ఘర్షణలు జరగకుండా తుంగతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీను నాయక్, ఎస్సై జూకురి సైదులు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ శాఖ అధికారులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు పాల్పడిన వడ్డీ వ్యాపారి

**ప్రజాపక్షం/తిరుమలగిరి :** మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వడ్డీ వ్యాపారి కొడిదల ఉప్పలయ్య గురువారం మోత్కురు రోడ్డు సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో ఉరివేసుకోని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని రోజులుగా కుటుంబంలో జరుగుతున్న అంతర్గత కలహాలతోనే మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్తున్నారు. ఉప్పలయ్య గత 40 సంవత్సరాలుగా పట్టణంలో చిరు వ్యాపారులకు డైలీ ఫైనాన్స్ ఇస్తూ వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని ఎస్సై సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రాథమిక పంచనామా నిర్వహించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సాగర్‌లో దంచికొట్టినవాన.. రోడ్లు జలమయం...

**ప్రజాపక్షం/నందికొండ :** నందికొండ మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక హిల్ కాలనీ లో గురువారం తెల్లవారుజాము న ఈదురు గాలులతో కూడిన జోరువాన కురిసింది. సుమారు మూడు గంటల పాటు ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన కుండపోత వర్షం కురవడంతో సాగర్ లో వర్షపాతం అత్యధికంగా 8.5 సెంటీమీటర్లు గా నమోదు అయింది .అకస్మతుగా కురిసిన ఈ కొండపోత వర్షం కారణంగా పలు రోడ్లు జలమయమయ్యాయి. రోడ్లు పూర్తిగా వర్షపు నీటితో నిండిపోవడంతో రోడ్లపై వరద నీరు ప్రవహించింది. దీంతో ప్రజలు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ కుండ పోత వర్షానికి తోడు కాలనిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో కాలనిలో కారు చీకట్లు కమ్ముకున్నాయి. విద్యుత్ సరఫరా దాదాపు పది గంటలు నిలిచిపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఆ తర్వాత ఉదయం 11 గంటలకు విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించినా కొన్ని ప్రాంతాలలో లో వోల్టేజితోనే విద్యుత్తు సరఫరాను కొనసాగించడం గమనార్హం.

# ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తూనే ఉంటాం

**ప్రజాపక్షం/మోత్కూర్ :** లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి నుండి సిపిఎం పార్టీ పోటీ చేసి, ఓడిపోయినప్పటికి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని, పార్టీ విశిష్టతను ప్రజల్లోకి, తీసుకవెళ్ళాలనే, లక్ష్యాన్ని సాధించామని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మోత్కూర్ మండలం, పాలడుగు సిపిఎం పార్టీ గ్రామ శాఖ సమావేశం పిట్టల చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఆ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పెట్టుబడి దారి పార్టీలు, కులం, మతం, డబ్బులు, మద్యం, విచ్చల విడిగా, ఉపయోగించినా, సిపిఎం పార్టీ మాత్రం, ప్రజా పోరాటాల అదారంగా ఎన్నికల బరిలో నిలిచిందని, ఎన్నికల్లో




పోటి చేయడానికి ప్రజలే, సిపిఎం పార్టీకి విరాళాలు ఇచ్చి, ఓట్లు వేశారాని తెలిపారు. ఎన్నికల్లో పోటి చేయడం ద్వారా, కార్యకర్తలను కదిలించి, సిపిఎం పార్టీ ప్రజల్లోకి వెళ్ళగలిగిందని, ప్రజాసమస్యలపై పోరాటాలను, పోరాటాలలో వచ్చిన ఫలితాలను, ప్రజలకు వివరించేటమే కాక, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, వైఫల్యాలను, మతోన్మాద, రాజకీయాలను, ప్రజల్లోకి తీసుకెళ్ళా గలిగామని, అన్నారు. గతం కంటే ఎక్కువగా, ఓట్లేసి ఆదరించిన ప్రజలకు, సహాయ సహకారాలు అందించిన పత్రికా ప్రతినిధులకు, కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ, ప్రజా సమస్యల పరిస్కారం కోసం, పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, శాఖ సహాయ కార్యదర్శి చింతకింది సోమరాజు, కొంపల్లి గంగయ్య, వడ్డేపల్లి లక్ష్మ ణ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ నెలను రక్షణ మాసంగా జరుపుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా క్లీన్ హోమ్ గ్రీన్ హోమ్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో ఈ నెల మొత్తం పర్యావరణ రక్షణ మాసంగా జరుపుకోవాలని నిర్ణయించారు. దీనిని పురస్కరించుకొని ఈ నెల మొత్తం ప్రతిరోజు పర్యావరణాన్ని కాపాడుట కొరకు వివిధ ప్రాంతాలలో పదివేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనైనది. ఈ కార్యక్రమంలో మీరందరూ పాల్గొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరుతున్నామన్నారు. న్యూ తిరుమలనగర్ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టనైనది. ఇట్టి కార్యక్రమాన్ని పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్ రెడి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క కనీసం నాటి పెంచే బాధ్యత తీసుకోవాలని వార్డు ప్రజలను కోరారు.అలాగే క్లీన్ హోం గ్రీన్ హోం నిర్వాహకులు మణిరాజు సేవలు అభినందించారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిజి జిల్లా ఉపాధ్యక్షులు నర్రా దామోదర్ రెడ్డి,మాల మహానాడు పూర్వ అధ్యక్షులు చింతపల్లి లింగమయ్య, శ్రీలత,పకీరు శ్రీనివాస్ రెడ్డి,అలుగుబెల్లి రాంరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలను గురువారం వారి నివాసంలో ఆలేరు ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కేతావత్ క్రాంతి నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి వారి దంపతుల ఫోటో బహుకరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, నాయకులు అబ్బ సాయిలు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/మోటకొండూరు :** నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని మోటకొండూర్ మండల వ్యవసాయ అధికారి సుజాత తెలిపారు. గురువారం మోటకొండూర్, కాటేపల్లి, ముత్తిరెడ్డిగూడెం గ్రామాలలో విత్తన, ఎరువుల దుకాణాలలో ఆమె తనిఖీ నిర్వహించి స్టాక్, బిల్ బుకులను తనిఖీ చేశారు. హెచ్‌టి, లూస్ పత్తి విత్తనాలు అమ్మినచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వానాకాలం సీజన్ కోసం వరి, పత్తి, కంది, పేసర విత్తనాలు సాగుకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని,పూర్తి స్థాయిలో విత్తన విక్రయ బిల్లులను విత్తన డీలర్లు అందజేయాలని ఆదేశించారు. రైతు సోదరులు లైసెన్స్ ఉన్న డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి పంట కాలం పూర్తి అయ్యే వరకు బిల్లులను జాగ్రత్తగా ఉంచుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. వానాకాలం సీజన్‌కు గాను పచ్చి రొట్టె ఎరువులు జీలుగ 69, జనుము20 క్వింటాల్లు



మొత్తం89 క్వింటాల్లు 94 మంది రైతులకు అందజేసినట్లు తెలిపారు. పత్తి విత్తనాలు విత్తుకునే రైతులు సరిపడా తేమ అనగా70 ఎంఎం(3 సెంటి మీటర్లు) లోతు ఉన్నప్పుడు మాత్రమే పత్తి విత్తనాలు విత్తుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విత్తన డీలర్లు నగేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంఎల్ఎ కంచర్లపై కేసు నమోదు

**ప్రజాపక్షం/ నల్లగొండ :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నిక కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా బుధవారం రాత్రి అనిశెట్టి దుప్పలపల్లి కౌంటింగ్ గోదాం వద్ద కౌంటింగ్ విధులు నిర్వహిస్తున్న అసిస్టెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.వెంకటేశ్వర్లు తన విధులకు ఆంటంకం కలిగించారని తిప్పర్తి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాత్రి 8 గంటల నుండి 9 గంటల మధ్య ప్రాంతంలో ఇండిపెండెంట్ అభ్యర్థి పెట్టెం మల్లిఖార్జున్ వ్యక్తి పేరుతో ఐడి కార్డుతో కౌంటింగ్ హాల్ రెండు లోకి మాజీ ఎంఎల్‌ఏ భూపాల్‌రెడ్డి వచ్చి ఓట్లు లెక్కిస్తున్న సిబ్బందిని తమ ఏజెంట్లకు బ్యాలెట్‌లు చూపించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసి విధులకు ఆంటంకం కలిగించారని పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు తిప్పర్తి ఎస్‌ఐ తెలిపారు.



# డిహెచ్‌పిఎస్ రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** డిహెచ్‌పిఎస్ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతం చేయాలి దళితుల హక్కుల పోరాట సమితి మండల కమిటీ సభ్యులు చిప్పల జయమ్మ, సిపిఐ మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేశం అన్నారు. గురువారం శిక్షణ తరగతులకు సంబందించిన కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 18,19,20 తేదిల్లో యాదగిరిగుట్టలో లక్ష్మి నరసింహ స్వామి ఫంక్షనహాల్ లో(ఎస్ఎన్ఎన్ఎస్) ఉదయం 10:30 నిమిషాలకు రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కాషపాక దయాకర్ హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్ల కొండ భారతమ్మ, దళిత హక్కుల పోరాట సమితి మండల కమిటీ నాయకులు కొమ్ము బాల నరసింహ, ఉడుత మైసయ్య, మురళి కార్యక్రమంలో పాల్గొన్నారు.



# తొమ్మిదో వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక విడుదల

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు పట్టణంలోని దుర్గాదేవి దేవాలయంలో దుర్గాదేవి తొమ్మిదవ వార్షికోత్సవ జాతర ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పర శంకరయ్య గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పంతులు రంగన్న, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కౌన్సిలర్ రాములు, సంగు భూపతి, తునికి దశరథ, బింగి నరసింహులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈటలను కలిసిన నాయకులు



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మల్కాజ్గిరి ఎంపీగా ఈటెల రాజేందర్ గెలుపొందారు. ఈ సందర్భంగా భువనగిరికి చెందిన అసలు తెలంగాణ వాదుల ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ బోనగిరి శ్రీనివాస్ నేత, దిడ్డికాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాజేందర్ కు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈటెల జమున, ఈటెల భద్రన్నను కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దిడ్డికాడి వెంకటేష్, పవన్ రాజ్, శ్రేయంక్ రాజ్, వరుణ్ రాజ్ పాల్గొన్నారు.

# 21న పోచంపల్లి అర్బన్ బ్యాంకు పాలక మండలి ఎన్నికలు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన పాలకమండలి ఎన్నికలు ఈ నెల 21న జరగనున్నాయని ఎన్నికల అధికారి జి.శ్రీనివాస్ గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. పాలకమండలిలో చోటు కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల నామినేషన్లు 11 వరకు స్వీకరిస్తారు. 14న నామినేషన్ పత్రాలు పరిశీలించి 15న నామినేషన్ పత్రాల ఉపసంహరణ ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తారు. జాబితా ప్రకారం ఈనెల 21న కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలకమండలి ఎన్నికలు స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు జరగనున్నాయి. బ్యాలెట్ పత్రాలతో జరిగే ఎన్నికల్లో 3 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ కొనసాగి సాయంత్రం ఫలితాలు ప్రకటిస్తారని ఎన్నికల అధికారి పేర్కొన్నారు. పాలక మండలి కోసం పోటీచేయ అభ్యర్థులు ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు రూ.1000 లు బీసీ అభ్యర్థులు రూ. 2000 లు ఇతరులు రూ.4000 లు రుసుము చెల్లించాలని పేర్కొన్నారు. పారదర్శకంగా జరిగే ఈ ఎన్నికలలో పాలకమండలి కోసం ఫారం నింపి దరఖాస్తు చేసుకోవాలి. ఎన్నికల్లో స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సీఈవో సీత శ్రీనివాస్ బ్యాంకు షేర్ ఖాతా,వాటాదారులను కోరారు.

# ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** నార్కెట్‌పల్లి మండలం షాపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సిద్దగోని స్వామి మాతృమూర్తి సిద్దగోని లింగమ్మ అనారోగ్యంతో మరణించగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వేరేశం వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, పట్టణ అధ్యక్షుడు భరత్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు దూదిమెట్ల సత్తయ్య, పార్టీ సీనియర్ నాయకులు సట్టు సత్తయ్య, గాయం శ్యామ్ శుందర్ రెడ్డి,చెర్వుగట్టు దేవస్థానం మాజీ డైరెక్టర్ గడ్డం పశుపతి తదితరులు ఉన్నారు.

# ఫిర్యాదుదారున్ని చితకబాదిన ఎస్ఐ

**ప్రజాపక్షం/మోత్కూర్ :** ఫిర్యాదు కోసం వెళితే ఫిర్యాదుదారున్ని ఎస్సై చితకబాదిన సంఘటన మోత్కూర్ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన ఎలుగు సతీష్, ఏలుగు మచ్చగిరి ఇద్దరు అన్నదమ్ములు వారికి గ్రామంలో సర్వేనెంబర్ 52, 53, 54 లో 34 గంటల భూమి కలదు. వీరికి వీర పక్క పొలం వారికి గత కొద్దిరోజులుగా భూమి తక్కువగా ఉన్న విషయంలో తరచు వివాదాలు జరుగుతున్నాయి. గత ఐదు రోజుల క్రితం పొలం పక్కన ఉన్న చెట్లను తొలగిస్తున్న క్రమంలో మళ్ళీ గొడవ జరిగింది. పోలీసులు వెళ్లి సర్ది చెప్పి వెళ్లారు. గురువారం తిరిగి వివాదం జరగడంతో ఇద్దరు అన్నదమ్ములు ఇరువురు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనంతరం మోత్కూరు పోలీస్ స్టేషన్ వెళ్లి, రాతపూర్వకంగా వారిపై ఫిర్యాదు చేశారు. గంటకు అనంతరం స్టేషన్కు వచ్చిన ఎస్సై ఏమి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఫిర్యాదు దారులతో మాట్లాడుతూ మీరు తరచూ గొడవలు దిగుతున్నారు అంటూ, కోపంతో ఊగుతూ ఎస్సై రూమ్ లో నుండి వారిని గల్ల పట్టుకొని హాల్లోకి తీసుకువచ్చి ఇష్టానుసారంగా కొట్టి, బయటకు తోసారని బాధితులు ఆరోపించారు. రాజకీయ నాయకులు అండ పుష్కలంగా ఉండడంతోనే ఎస్సై ఇలా ప్రవర్తిస్తున్నారని అన్నారు. సమస్యకు పరిష్కారం చూపుతారనీ స్టేషన్కు వస్తే, ఫిర్యాదు చేయడం కోసం వచ్చిన తమను ఇష్టానుసారంగా కొట్టడమే కాకుండా బూతులు తిట్టడం ఏంటని బాధితులు ప్రశ్నిస్తున్నారు. విచారణ చేసి, ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదే విషయమై బాధితులు ఇరువురు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి పై డీసీపీకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఇదే విషయమై మోత్కూరు ఎస్ఐ ఏమి రెడ్డి శ్రీకాంత్ రెడ్డిని వివరణ కోరగా, వారు చేసే ఆరోపణల్లో వాస్తవం లేదని, నేను ఎవరిని బూతులు తిట్టలేదని, ఎవరిపై చేయి చేసుకోలేదని అన్నారు. గొడవలు పడుతున్న ఇరువురిపై కేసు నమోదు చేసి, తాసిల్దార్ ముందు బైండ్ఓవర్ చేశామని అన్నారు.